క్లుప్తంగా

ఓటు హక్కు నమోదు చేసుకోవాలి

తిరుమలగిరి : 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు నమోదు చేసుకోవాలని తిరుమలగిరి డిప్యూటీ తహసీల్దార్ ఎండీ.జాన్ మహ్మద్ కోరారు. గురువారం తహసీల్దార్ కార్యాలయంలో రాజకీయ పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ నెల 9వ తేదీన ఓటు నమోదుపై ప్రత్యేక క్యాంప్ ఉందని తెలిపారు.

రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపిక


అఖిల్

చివ్వెంల : సూర్యాపేటలోని చివ్వెంల మండల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ఇంటర్ విద్యార్థి ఎం.అఖిల్ అండర్‌–19 హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ జి.విద్యాసాగర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 5న నల్లగొండలోని ఔట్‌డోర్ స్టేడియంలో జరిగిన ఉమ్మడి జిల్లాస్థాయి హ్యాండ్ బాల్ పోటీల్లో ప్రతిభ కనబర్చినందుకు నిర్వాహకులు రాష్ట్రస్థాయికి ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లాలోని తుక్కుగూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ నెల 8 నుంచి 10వ తేదీ వరకు జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొననున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థిని ఉపాధ్యాయులు అభినందించారు.

వినోద మృతి తీరని లోటు

నూతనకల్: ఐఎఫ్‌టీయూ జిల్లా సహాయ కార్యదర్శి దేసోజు మధు మాతృమూర్తి వినోద(55) మృతి పార్టీకి తీరని లోటని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి డేవిడ్‌కుమార్ అన్నారు. గురువారం చిల్పకుంట్లలో ఆమె మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి గంటా నాగయ్య, పెద్దింటి రంగారెడ్డి, బొడ్డు శంకర్, పాలెబోయిన కిరణ్‌కుమార్, సుంకిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, సామ నర్సిరెడ్డి, పిడమర్తి భరత్ పాల్గొన్నారు.

కార్తీకమాస పూజలు


పూజలు చేస్తున్న భక్తులు

అర్వపల్లి : కార్తీక మాసంను పురస్కరించుకొని అర్వపల్లిలోని శ్రీయోగానంద లక్ష్మీనర్సింహ స్వామి ఆల యం, తిమ్మాపురంలోని సూర్య నారాయణస్వామి క్షేత్రాల్లో గురువారం ఆర వ రోజు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్వపల్లి దేవాలయంలో 27 నక్షత్రాలతో నక్షత్ర నీరాజన కార్యక్రమాన్ని జరిపారు. ఆకాశదీపాన్ని వెలిగించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు అర్వపల్లి రాంబాబుఅయ్యంగార్, పవన్‌కుమార్, భక్తులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకురాలి మృతికి సంతాపం

మద్దిరాల : మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందింది. దీంతో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గురువారం ఆమె చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి, అరక్వింటా బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వల్లపు రమేష్, లక్ష్మయ్య, మందుల వెంకన్న, భూతం వెంకన్న, అవిలయ్య, గజ్జి యాకయ్య, లింగయ్య, వీరయ్య, రవి, భరత్, ఏసోబు, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

చెకుముకి పోటీలు

నాగారం : నాగారం, ఈటూరు, ఫణిగిరి, వర్ధమానుకోట గ్రామాల్లోని జెడ్పీహెచ్‌ఎస్‌లలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో 8, 9, 10వ తరగతి విద్యార్థులకు గురువారం పాఠశాల స్థాయి చెకుముకి సైన్స్ పరీక్షలను నిర్వహించారు. ఈ సందర్భంగా జన విజ్ఞాన వేదిక మండల బాధ్యుడు సిద్ధిరంగాచారి మాట్లాడారు. విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథం, సృజనాత్మకతను పెంపొందించేందుకు చెకుముకి పోటీలు ఎంతో దోహదపడుతాయని తెలిపారు. పాఠశాల స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను ఈ నెల 21న మండల స్థాయిలో జరిగే చెకుముకి పోటీలకు పంపనున్నట్లు తెలిపారు.

శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించాలి

అర్వపల్లి: ఉపాధ్యాయులు విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని కల్పించాలని ఎంఈఓ బి. బాలునాయక్ కోరారు. జాజిరెడ్డిగూడెం జెడ్పీహెచ్‌ఎస్‌లో గురువారం నియోజకవర్గంలోని వివిధ పాఠశాలల జీవశాస్త్ర ఉపాధ్యాయులకు సమావేశాన్ని నిర్వహించారు. జాతీయ సాధన సర్వే, యాంటీ డ్రగ్స్, విద్య, మూల్యాంకనం, అభ్యసనాభివృద్ధి అంశాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంఎన్ఓ కుంభం ప్రభాకర్, రిసోర్స్ పర్సన్‌లు నోముల వెంకటేశ్వర్లు, చల్లా వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎంఈఓ బాలునాయక్

ధాన్యం కొనుగోళ్లలో జాప్యం


తుంగతుర్తిలోని ఐకేపీ కేంద్రంలో నిల్వ ఉన్న ధాన్యం రాశులు


కొత్తగూడెంలో లారీలో ధాన్యాన్ని తరలిస్తున్న ప్రైవేటు వ్యక్తులు

- ఐకేపీ కేంద్రాల్లో ప్రారంభంకాని కాంటాలు
- నెల రోజులుగా కేంద్రాలలో రైతుల పడిగాపులు
- వాతావరణంలో మార్పులతో ఆందోళన

తుంగతుర్తి : తుంగతుర్తి మండలంలోని ఐకేపీ కేంద్రాలలో ధాన్యం కొనుగోళ్లలో జాప్యంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ధాన్యాన్ని కేంద్రాలకు తీసుకువచ్చి 30రోజులు గడుస్తున్నా నేటికీ కాంటాలు చేపట్టకపోవడంతో చేసేది లేక పలువురు రైతులు ధాన్యాన్ని దళారులకు అమ్ముకుంటున్నారు. తుంగతుర్తి మండలంలో రైతులు ఈ సీజన్‌లో సుమారుగా 20వేల ఎకరాలలో వరిసాగు చేశారు. అయితే ఇప్పటికే కొనుగోలు కేంద్రాలకు 60శాతం ధాన్యం చేరింది. ఐకేపీ కేంద్రాలను 20రోజుల క్రితం ప్రారంభించినా నేటికీ ఏ ఒక్క కేంద్రంలో కాంటాలు ప్రారంభంకాని దుస్థితి కనిపిస్తోంది. మండలంలో 22ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. వాటిలో 19ఐకేపీ కేంద్రాలు, మూడు సన్న రకం, మూడు పీఏసీఎస్ కేంద్రాలు ఉన్నాయి. కొనుగోళ్లలో జాప్యం, తరచూ వాతావరణంలో మార్పులతో రైతులు ఆందోళన చెందుతున్నారు. తేమశాతం తగ్గించడానికి రైతులు రోజూ ధాన్యాన్ని ఆరబెట్టడానికి తీవ్రంగా శ్రమిస్తున్నారు.

ఐకేపీ కేంద్రాలకు భారీగా ధాన్యం రాక..

రైతులు ఈ సీజన్‌లో దొడ్డురకం వడ్లను అధికంగా సాగుచేశారు. దీంతో 20రోజులు ముందుగానే పంట చేతికి వచ్చింది. ప్రభుత్వం సన్నధాన్యానికి మద్దతు ధర ఇస్తాం అన్నప్పటికీ సన్న రకం ధాన్యాన్ని రైతులు ఎక్కువగా సాగు చేయలేదు. రైతులు ఐకేపీ కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకువచ్చి నెల రోజులవుతోంది. కానీ కాంటాలు కాకపోవడంతో చాలామంది రైతులు బయట దళారులకు అమ్ముకోవడానికి సిద్ధమయ్యారు. ఇప్పటికే కొంత మంది రైతులు కేంద్రాలకు తెచ్చిన ధాన్యాన్ని అమ్ముకున్నారు. కొత్తగూడెంలో సుమారుగా 20లారీల ధాన్యాన్ని రూ.1900లకే ప్రైవేటు వ్యక్తులకు అమ్ముకున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కాంటాలు ప్రారంభమయ్యేలా చూడాలని ఆయా గ్రామాల రైతులు కోరుతున్నారు.

10రోజులు దాటింది



ఐకేపీ కేంద్రం ప్రారంభమైనప్పటికీ నేటికీ ధాన్యం కాంటాలు వేయడం లేదు. ఐకేపీలో ధాన్యం పోసి పది రోజులు దాటింది. ప్రతి రోజూ ధాన్యాన్ని ఆరబోసి పోగు చేసేందుకు ఇబ్బందులు పడుతున్నాం. అధికారులు స్పందించి కాంటాలు జరిగేలా చూడాలి.

– కొండ సోమలక్ష్మి, రైతు, తుంగతుర్తి

ప్రైవేటు వ్యక్తులకు అమ్మాను



ఐకేపీ కేంద్రంలో ధాన్యం పోసి 30రోజులు గడిచింది. అయినా కొనుగోలు చేయలేదు. దీంతో ప్రతిరోజూ ఇబ్బందులు పడాల్సి వచ్చింది. చివరకు ధాన్యాన్ని ప్రైవేటు వ్యక్తులకు అమ్ముకున్నాను.

– జిటంగి సతీష్, రైతు, తుంగతుర్తి

ఐఏఎల్ జిల్లా మహాసభ కరపత్రం ఆవిష్కరణ

తుంగతుర్తి : ఈ నెల 9న సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరిగే ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ (ఐఏఎల్) జిల్లా 2వ మహాసభలను జయప్రదం చేయాలని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తొళ్లపెల్లి సత్యనారాయణ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఎదుట ఐఏఎల్ జిల్లా 2వ మహాసభల కరపత్రాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. ఈ మహాసభలో కొత్త చట్టాలపై అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. జిల్లాలోని న్యాయవాదులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించనున్నట్లు పేర్కొన్నారు. న్యాయవాదులు అందరూ జిల్లా మహాసభలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐఏఎల్ జిల్లా గౌరవ అధ్యక్షుడు బొమ్మగాని శ్రీనివాస్, జిల్లా అధ్యక్షుడు తోగటి మురళి, న్యాయవాదులు గుగులోతు రాజారామ్, బానోతు ప్రతాప్, నాగరాజు, వజీద్, రాజు, సతీష్, తదితరులు పాల్గొన్నారు.


తుంగతుర్తిలో కోర్టు ఎదుట కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న బార్ అసోసియేషన్ సభ్యులు

సీఎం పాదయాత్రను జయప్రదం చేయాలి


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సామేల్

అర్వపల్లి : యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలోని సంగెం గ్రామ భీమలింగం కత్వ వద్ద శుక్రవారం సీఎం రేవంత్‌రెడ్డి చేపట్టే మూసీ పునరుజ్జీవ పాదయాత్రను ప్రజలు జయప్రదం చేయాలని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ కోరారు. గురువారం ఆయన అర్వపల్లిలో పునరుజ్జీవ పాదయాత్ర నియోజకవర్గ కోఆర్డినేటర్ సామ అభిషేక్‌రెడ్డితో కలిసి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. మూసీ పునరుజ్జీవంతో ఈ ప్రాంత ప్రజల జీవితాలు మారనున్నాయని చెప్పారు. 50వేల మందితో యాత్ర జరుగుతుందని తెలిపారు. తిమ్మాపురం–సంగెం–నూతనకల్ రోడ్డు వెడల్పు, వంతెనల నిర్మాణానికి రూ.32 కోట్లు మంజూరు చేయించినట్లు చెప్పారు. ఈ సమావేశంలో యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుడిపల్లి మధుకర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కుంట్ల సురేందర్ రెడ్డి, మాజీ చైర్మన్ ఇందుర్తి వెంకట్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు వేల్పుల రమేష్, చామల అనిల్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ కె.అవిలయ్య, దాసరి సోమయ్య, బైరబోయిన మహరాజు, నర్సింగ వెంకటేశ్వర్లుగౌడ్, బద్దం యాదగిరి, దిర్శనపు కృష్ణమూర్తి, ఎడ్ల సైదులు, గంగదెరి శ్రీనివాస్, పంది సురేందర్, పి.లింగయ్య, ఉగ్గం లింగరాజు, పాలెల్లి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల హామీలను అమలు చేయాలి


మాట్లాడుతున్న రాంబాబు

సూర్యాపేట : కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి జాతీయ కోర్ కమిటీ కో కన్వీనర్ అందే రాంబాబు అన్నారు. గురువారం సూర్యాపేట జిల్లా జమ్మిగడ్డలోని బాబుజగ్జీవన్ భవన్‌లో వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సంఘం జిల్లా అధ్యక్షుడు చింత సతీష్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే వికలాంగులకు రూ. 6వేలు, వృద్ధులకు, వితంతువులకు, ఒంటరి మహిళలకు, చేనేత, గీత కార్మికులకు, బీడీ కార్మికులకు రూ. 4వేల పెన్షన్ ఇస్తామని హామీ ఇచ్చిందని అన్నారు. కానీ అధికారంలోకి రాగానే ఆసరా పింఛన్‌దారులను మర్చిపోవడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. పక్క రాష్ట్రంలో వికలాంగుల పెన్షన్, వృద్ధుల, వితంతువుల పెన్షన్ పెంచితే.. బంగారు తెలంగాణ మాత్రం పెన్షన్ పెంచకపోవడం ఏమిటని ప్రశ్నించారు. ఆంధ్రప్రదేశ్‌లో ఆసరా పెన్షన్ పెంచి ప్రతి నెలా 1వ తేదీన ఇంటింటికీ వెళ్లి పంపిణీ చేస్తున్నారని అన్నారు. కానీ తెలంగాణలో మాత్రం 30వ తేదీ వచ్చినా పింఛన్లు ఇవ్వడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పెన్షన్లు పెంచకపోతే నవంబర్ 16వరకు అన్ని జిల్లాల్లో సదస్సులు నిర్వహించి, 17నుంచి 23వ తేదీ వరకు అన్ని జిల్లాల కలెక్టరేట్ల ఎదుట రిలే నిరాహార దీక్షలు చేపడుతామని అన్నారు. అప్పటికీ ప్రభుత్వం స్పందించకపోతే లక్షలాది మందితో నవంబర్ 26న చలో హైదరాబాద్ చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి జాతీయ ప్రధాన కార్యదర్శి గడ్డం కాసీం, జాతీయ నాయకులు కర్ల విజయరావు, రాష్ట్ర మహిళా నాయకురాలు రావి స్నేహలతచౌదరి, వికలాంగుల కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ జహీర్‌బాబా, అధికార ప్రతినిధి పేరెల్లి బాబు, జిల్లా ఉపాధ్యక్షుడు చింత సాంబయ్య, జిల్లా కార్యదర్శి మిద్దె సైదులు, నాయకులు బుల్లికొండ వెంకన్న, నూకపంగు గురవయ్య, బండి మల్లయ్య, కృష్ణమూర్తి, కాలం శ్రీనివాసరావు, మన్యం వీరాంజనేయులు, ఇంద్రాల పిచ్చయ్య, పుల్లారావు, శ్రీను, చింత జానయ్య, కవిత, మాధవి, వర్ష, రమణ, రాములమ్మ, పంతం నాగయ్య, కార్తీక్, రామచంద్రు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీగా నర్సిరెడ్డి గెలుపునకు ప్రచారం


కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

మద్దిరాల : వరంగల్–ఖమ్మం–నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డిని గెలిపించాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు ఎస్.సోమయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భోజన విరామ సమయంలో కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ తండు వెంకటనారాయణ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

డ్రైవర్స్ యూనియన్ నూతన కమిటీ ఎన్నిక


ప్రవీణ్‌ను సన్మానిస్తున్న యూనియన్ నాయకులు

సూర్యాపేటటౌన్ : ఫోర్ వీలర్ లైట్ మోటార్ వెహికల్ డ్రైవర్స్ యూనియన్ నూతన కమిటీని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా కేంద్రంలోని ఆ సంఘం కార్యాలయంలో ఈ ఎన్నిక నిర్వహించారు. నూతన అధ్యక్షుడిగా పెరుమాళ్ల ప్రవీణ్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ ఫోర్ వీలర్ డ్రైవర్ల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. యూనియన్ సభ్యులంతా కలిసికట్టుగా ఉంటూ సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. త్వరలోనే పూర్తిస్థాయిలో కమిటీని ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు జంగం మహేష్, ముజ్జుభాయ్, ప్రదీప్, కాసాని పాపయ్య, కప్పల ఉపేందర్, ఎస్‌కే షారుక్, మొండికత్తి వెంకన్న, గౌస్, బడుగుల చంద్రశేఖర్, కోడి సైదులు, గోదాల సైదులు, మధు, బాలు నాయక్, కరుణాకర్, బచ్చలకూరి ప్రసాద్ పాల్గొన్నారు.

అమరుల ఆశయాల సాధనకు పోరాడుదాం

ఆత్మకూరు (ఎస్): భూమికోసం, భుక్తి కోసం, ఈ దేశ విముక్తి కోసం కమ్యూనిస్టులు, విప్లవకారులు అనేకమంది తమ ప్రాణాలను త్యాగం చేశారని, అమరుల ఆశయాల సాధనకు పోరాడుదామని ఐఎఫ్‌టీయూ జిల్లా కమిటీ సభ్యుడు సామ నర్సిరెడ్డి అన్నారు. గురువారం అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా ఆత్మకూరు మండలం పాత సూర్యాపేటలో అమరవీరుల స్థూపం వద్ద జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తాటికొండ మల్లారెడ్డి, మర్రి శంకర్, అంజి, రవి, వెంకటయ్య పాల్గొన్నారు.

నాగారం : అమరవీరుల ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ జిల్లా కమిటీ సభ్యుడు వేర్పుల లక్ష్మయ్య అన్నారు. అమరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా గురువారం మండల పరిధిలోని పసునూర్ గ్రామంలో అమరవీరులకు కొవ్వొత్తులతో ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య జిల్లా కన్వీనర్ గొడ్డలి నర్సయ్య, మామిడి సుధాకర్, ఎరసారి అంజయ్య, రాయల రాజ్‌కుమార్, మామిడి వెంకన్న, చిత్తలూరి రాములు, పొదిల వెంకన్న, వేర్పుల శంకర్, చెలిమెల గణేష్, నందు తదితరులు పాల్గొన్నారు.


జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు

ప్రతి గింజనూ ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది


తుంగతుర్తి : వెలుగుపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న డీపీఎం సత్తయ్య


అర్వపల్లి : కాసర్లపహాడ్ కేంద్రంలో ధాన్యంలోని తేమ శాతాన్ని పరిశీలిస్తున్న ఏఈఓ శోభారాణి


మద్దిరాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్ అమీన్‌సింగ్


తుంగతుర్తిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఆర్డీఓ వేణుమాధవ్

తుంగతుర్తి : రైతులు పండించిన ప్రతి గింజనూ ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని ఆర్డీఓ వేణుమాధవ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి మాట్లాడారు. సన్న ధాన్యం కొనుగోలు కేంద్రాలలో దొడ్డు ధాన్యాన్ని కొనుగోలు చేయరాదని అన్నారు. రైతులు తెచ్చిన ధాన్యాన్ని సీరియల్‌గా బుక్‌లో నమోదు చేసి అదే ప్రకారం కాంటాలు వేయాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఎలాంటి అవకతవకలు జరిగినా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సన్న ధాన్యం కొనుగోలు చేసిన బస్తాలను ఎర్ర దారంతో కుట్టాలని సూచించారు. ధాన్యం కొనుగోలును త్వరలో ప్రారంభించాలని అన్నారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ దయానంద్, ఆర్ఐలు శ్రీనివాస్, రవీందర్‌రెడ్డి, ఏపీఎం రాంబాబు, సీసీ యాదగిరి, రెవెన్యూ సిబ్బంది, ఐకేపీ నిర్వాహకులు, రైతులు పాల్గొన్నారు.

రైతులకు ఇబ్బందులు కలిగించవద్దు

ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చిన రైతులకు ఇబ్బందులు కలిగించవద్దని డీఆర్‌డీఏ డీపీఎం సత్తయ్య అన్నారు. గురువారం మండల పరిధిలోని వెలుగుపల్లి గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి మాట్లాడారు. రైతులు కొనుగోలు కేంద్రానికి ధాన్యాన్ని ఆరబెట్టి తీసుకురావాలని అన్నారు. ధాన్యంలో 17శాతంలోపు ఉంటేనే కొనుగోలు చేస్తారని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో మంచినీటి సౌకర్యం కల్పించాలని నిర్వాహకులకు సూచించారు. రైతులు తెచ్చిన ధాన్యాన్ని సీరియల్ ప్రకారం కొనుగోలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం రాంబాబు, సీసీ యాదగిరి, వీఓఏ శైలజ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండలంలోని వివిధ గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం మండల వ్యవసాయ అధికారి పెండోట గణేష్, ఏఈఓలు శోభారాణి, సత్యం పరిశీలించారు. కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యంలో తేమ శాతాన్ని పరీక్షించారు. 17 శాతం వరకు తేమ ఉండేలా ధాన్యాన్ని ఆరబెట్టి తేవాలని రైతులకు సూచించారు. కార్యక్రమంలో కేంద్రాల నిర్వాహకులు పాల్గొన్నారు.

మద్దిరాల : మండల కేంద్రంలోని ఎంఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తహసీల్దార్ అమీన్‌సింగ్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రైతులు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకొచ్చి ప్రభుత్వం అందించే మద్దతు ధరను పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం మైసయ్య, సీసీ రమేష్, రైతులు పాల్గొన్నారు.

సర్వేలో ప్రతి కుటుంబాన్ని నిర్ధారించాలి


కుటుంబ నిర్ధారణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న ఎన్యూమరేటర్ నాగరాజు

అర్వపల్లి : సమగ్ర కుటుంబ సర్వేకు సంబంధించి ఇంటింటి సర్వేలో ప్రతి కుటుంబాన్ని గుర్తించాలని తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాసులు, ఎంపీడీఓ ఎం.సత్యనారాయణరెడ్డి కోరారు. మండల వ్యాప్తంగా జరుగుతున్న కుటుంబాల గుర్తింపు కార్యక్రమాన్ని గురువారం వివిధ గ్రామాల్లో పరిశీలించారు. మండలంలో 81మంది ఎన్యూమరేటర్లు ఇంటింటికీ తిరిగి కుటుంబాల జాబితాలను సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు. నిర్ధారించిన ప్రతి ఇంటికి స్టిక్కర్లు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు, ఎన్యూమరేటర్లు పాల్గొన్నారు.

రాష్ట్ర రైతు కమిషన్ సభ్యుడు వెంకన్నకు సన్మానం

మద్దిరాల : రాష్ట్ర రైతు కమిషన్ సభ్యుడిగా నియమితులైన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్‌ను కాంగ్రెస్ సేవాదళ్ నియోజకవర్గ అధ్యక్షుడు గంగాధరి శ్రీధర్ గురువారం గుమ్మడవెల్లిలో కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తొన్కునూరి సైదులు, కుంట చంద్రారెడ్డి, ఆదిరెడ్డి, పేర్ల గంగరాజు, పాల్వాయి పరశురాములు, సుమన్, పాల్వాయి సూరయ్య, రవి, వెంకట్, లింగయ్య, నాగార్జున, నవీన్, లవన్, పలువురు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.


గుమ్మడవెల్లిలో చెవిటి వెంకన్న యాదవ్‌ను సన్మానిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలి


క్రీడాపోటీలను ప్రారంభిస్తున్న ఎంఈఓ వాసం ప్రభాకర్

నాగారం : విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని మండల విద్యాధికారి వాసం ప్రభాకర్ అన్నారు. గురువారం మండల పరిధిలోని ఫణిగిరి మేరీమదర్ పాఠశాలలో యాన్యువల్ స్పోర్ట్స్ మీట్‌లో భాగంగా క్రీడలను ప్రారంభించి మాట్లాడారు. క్రీడలతో విద్యార్థుల్లో స్నేహభావం పెంపొందుతుందని అన్నారు. క్రీడలు శారీరక ధారుఢ్యంతో పాటు, మానసిక ఉల్లాసం కలిగిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ సిస్టర్ రీనా, హెచ్‌ఎం సిస్టర్ రోజ్‌మేరీ, ఉపాధ్యాయ కార్యదర్శి జిటంగి సతీష్, పీఈటీ వెంకటేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పశువులకు టీకాలు

అర్వపల్లి : పశువులకు ముందస్తుగా టీకాలు వేయించాలని మండల పశు వైద్యాధికారి డాక్టర్ అర్జున్ కోరారు. జాజిరెడ్డిగూడెం మండలం కొమ్మాల గ్రామంలో గురువారం పశువులకు గాలి కుంటు వ్యాధి నివారణ టీకాల శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నల్ల, తెల్ల పశువులకు టీకాలను వేశారు. ఈ కార్యక్రమంలో వీఎల్ఓ కేఎస్ఎస్. పద్మ, యాకయ్య, ఓఎస్ మధుసూదన్, గోపాలమిత్రలు ఆల్దాస్ లింగయ్య, అర్జున్, పలువురు రైతులు, తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి



మాట్లాడుతున్న బెజవాడ వెంకటేశ్వర్లు

సూర్యాపేటటౌన్ : విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బరిగెల వెంకటేష్, బెజవాడ వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఏఐఎస్ఎఫ్ సూర్యాపేట జిల్లా కౌన్సిల్ సమావేశాన్ని జిల్లా కేంద్రంలోని ధర్మభిక్షం భవన్‌లో జిల్లా అధ్యక్షుడు గోపగాని రవికుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన జాతీయ విద్య విధానాన్ని రద్దు చేయాలన్నారు. పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా గత పాలకుల్లాగా విద్యారంగంపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ సూర్యాపేట జిల్లా కార్యదర్శి తమ్మనబోయిన నరేష్, నాగరాజు, అభిరామ్, తదితరులు పాల్గొన్నారు.

మూసీ పునరుజ్జీవ యాత్ర కోఆర్డినేటర్‌గా అభిషేక్‌రెడ్డి


అభిషేక్‌రెడ్డి

అర్వపల్లి : మూసీ పునరుజ్జీవ యాత్ర తుంగతుర్తి నియోజకవర్గ కోఆర్డినేటర్‌గా జాజిరెడ్డిగూడెం మండలం కోడూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు సామ అభిషేక్‌రెడ్డిని నియమిస్తూ టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా అభిషేక్ రెడ్డి అర్వపల్లిలో విలేకరులతో మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేపట్టనున్న మూసీ పునరుజ్జీవ యాత్ర విజయవంతానికి కృషిచేయనున్నట్లు చెప్పారు. తుంగతుర్తి నియోజకవర్గం నుంచి సీఎం పాదయాత్రకు అధిక సంఖ్యలో ప్రజలను తరలించనున్నట్లు తెలిపారు. అభిషేక్‌రెడ్డి గతంలో రెండు పర్యాయాలు పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా పార్లమెంట్ ఎన్నికల తుంగతుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా పనిచేశారు.